


# విభారే

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 23-04-2024 సంపుటి : 06 సంచిక : 223 పేజీలు : 8 వెల : రూ

## పులివెందులలో సీఎం జగన్ తరపున నామినేషన్ దాఖలు



కడపఏప్రిల్23 ) : వైఎస్సార్, పులివెందులలో వైఎస్సా ర్‌సీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహా న్‌రెడ్డి తరఫున నామినేషన్ దాఖలు అయ్యింది. మున్సిపల్ వైస్ ఛైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి పులివెందుల ఎన్నికల అధికారికి సోమవారం సీఎం జగన్ తరపున ఒక సెట్‌తో కూడిన నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ నేతలు జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తరపున ఇవాళ ఒక సెట్ నామినే షన్ వేశాం. ఈ నెల 25వ తేదీ ఆయనే స్వయంగా వచ్చి నామినేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారు. 25వ తేదీ ఇక్కడ బహిరంగ సభ ఉంటుంది. మధ్యాహ్నం తర్వాతే ఆయన నామినేషన్ వేస్తారు. రాష్ట్రంలో 70 శాతం ప్రజ లు సీఎంజగన్‌వైపే మళ్లీ చూస్తున్నారు. రెండోసారిఆయన్ని ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారు అని వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు .ప్రస్తుతం సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ఉన్నారు. ఈ యాత్ర రాష్ట్రవ్యాప్తంగా 2 వేల కిలోమీటర్లుయాత్రపూర్తి చేసుకుంది. ఇప్పటివరకు21 జిల్లాలో సాగింది. బస్సు యాత్ర ముగి సిన వెంటనే..మరోసెట్‌తో సీఎం జగన్ స్వయంగా పులివెం దుల అసెంబ్లీ నియోజ కవర్గానికి నామినే షన్ వేస్తారు. ఈనెల25వతేదీన నామినే షన్ల చివరి తేదీ అని తెలిసిందే.

## తీహార్ జైలు అధికారులపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు



న్యూఢిల్లీ: తన ఆరోగ్యంపై తీహార్ జైలు అధికారులు ఇస్తున్న నివేదికలపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌గ్భ్రాంతి వ్యక్తం చేశారు. డయాబెటిస్ వల్ల తన బ్లడ్ సుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నాయని, ఇందుకు తనకు ఇన్సులిన్ అవసరమని తెలిపారు. రాజకీయ ఒత్తిడుల వల్లే తన ఆరోగ్యంపై తప్పుడు నివేదికలిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు తీహార్ జైలు సూపరింటెండెంట్‌కు కేజ్రీవాల్ ఒక లేఖ రాశారు. తన గ్లూకోజ్ స్థాయిలు ప్రమాదకర స్థితిలో 250 నుంచి 320 మధ్య ఉన్నాయని తెలిపారు. ఏప్రిల్ 20న డాక్టర్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో సుగర్ లెవెల్స్ ప్రస్తావనేది కేజ్రీవాల్ తీసుకురాలేదని తీహార్ జైలు వర్గాలు చెబుతున్నాయి. అంతకుముందు ఏప్రిల్ 19న ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఇచ్చిన నివేదికలో కేజ్రీవాల్‌కు ట్యాబ్లెట్లు సరిపోతాయని డాక్టర్లు చెప్పినట్లు జైలు అధికారులు తెలిపారు. కాగా, లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

# ఎపి టెన్త్ ఫలితాలు విడుదల

### ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదు
### బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణతతో బాలికల పైచేయి
### 96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమస్థానం
### 62.47 శాతంతో చివరి స్థానంలో నిలిచిన కర్నూలు



విజయవాడ,ఏప్రిల్22 : పదోతరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. సోమవారం ఉదయం 11 గంటలకు విజయవా డలో ఎపి విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ విడుదల చేశారు. ఫలితాలను వెబ్ సైట్‌లో చూడొచ్చు. ఏపీ పదో తరగతి ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫలితా ల్లో బాలికలు పైచేయి సాధించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత వివరాలను విద్యా కమిషనర్ సురేష్ కుమార్ వివరించారు. బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 84.32 శాతం పాసయ్యారు. 2,803 పాఠశాలలు శతశాతం.. 17 స్కూళ్లలో సున్నా ఉత్తీర్ణత నమోదైంది. 96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో నిలవగా.. 62.47 శాతంతో కర్నూలు చివరి స్థానం దక్కించుకుంది. ఏపీ రెసిడెన్షియల్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 98.43 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 96.72 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూళ్లలో 92.88 శాతం, సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో 94.56, ఆశ్రమ పాఠశాలల్లో 90.13 శాతం, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో 88.96 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో 89.64 శాతం, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 79.38 శాతం, ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలల్లో 80.01 శాతం, మున్సిపల్ హైస్కూళ్లలో 75.42 శాతం విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లో 74.40 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఫలితాల్లో 69.26 శాతం ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారు. 11.87 శాతం సెకండ్ క్లాస్, 5.56 శాతం మంది థర్డ్ క్లాస్‌లో పాసయ్యారు. మే 24 నుంచి జూన్ 3 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. రేపటి నుంచి ఆన్‌లైన్‌లోనే రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. 4 రోజుల్లో అధికారిక వెబ్‌సైట్ నుంచి మెమోలు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించనున్నారు. పదో తరగతి పరీక్షలను మార్చి 18 నుంచి 30 వరకు నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరీక్షలకు దాదాపు 6.3 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 86.69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పరీక్షలకు దాదాపు 7 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 6.16 లక్షలు, గతేడాది ఫెయిలై రీ ఎన్‌రోల్ అయిన విద్యార్థులు లక్షకుపైగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3743 పరీక్షా కేంద్రాల్లో పదోతరగతి పరీక్షలు నిర్వహించారు. ఇకపోతే రెసిడెన్షియల్ 98.43 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏపీ బీసీ వెల్ఫేర్ స్కూళ్లలో 98. 40 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏపీ మోడల్ స్కూళ్లలో 92.88 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సోషల్ వెల్ఫేర్ 98.45 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఆశ్రమ స్కూళ్లు 90.10 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లు 89.46 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తయింది. పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 24 నుంచి జూన్ 3 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు.

# ఎన్నికల ముందు మమతకు భారీ షాక్

### 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ రద్దు
### కోల్‌కతా ఐకోర్టు సంచలన తీర్పు



కోల్‌కతా,ఏప్రిల్ 22 :పశ్చిమబెంగాల్ రాజకీ యాలను కుదిపేసి న ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహారంలో కలకత్తా హైకోర్టు సోమవారం సంచలన తీర్పు వెలు వరించింది. 2016 నాటిస్టేట్‌లెవల్‌సెలక్షన్‌టెస్ట్ నియామక పక్రియ చెల్లదని స్పష్టం చేసింది ఆ పరీక్షతో జరిపిన నియా మకాలనుతక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. అంతేగాక, దీని కిందఉద్యోగాలు సాధించిన టీచర్లు తమ వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలని వెల్లడించింది .ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగ తులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్‌పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికి పైగా హాజర య్యారు. అనంతరం ఇందులో ఎంపిక పక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. ఈ నియామక పక్రియ లో అవకతవకలు జరిగా యని ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు చేపట్టాలని న్యాయ స్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యా యి. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ పిటిషన్లపై విచారణ నిమిత్తం కోల్‌కతా హైకోర్టులో ప్రత్యేక డివిజన్ బెంచ్ ఏర్పాటైంది. దీనిపై సుదీర్ఘ విచారణ జరిపిన ఈ ధర్మాసనం.. 2016 నాటి టీచర్ల నియామక పక్రియలో అవకతవకలు జరిగినందున అది చెల్లదని తీర్పు వెలువరించింది. తక్షణమే ఆ నియామకాలను రద్దు చేసి కొత్త నియామక పక్రియ ప్రారంభించాలని పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌ను సూచించింది. నాటి వ్యవహారంపై మరింత సమగ్ర దర్యాప్తు జరిపి మూడు నెలల్లోగా నివేదిక సమర్పించాలని సీబీఐకి ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో 2016 ఉపాధ్యాయ నియామక పక్రియతో ఉద్యోగాలు పొందిన టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నాలుగు వారాల్లోగా తాము అందుకున్న వేతనాలను తిరిగి ఇచ్చేయాలని ఆదేశించింది. ఆ డబ్బు వసూలు బాధ్యతలను జిల్లా కలెక్టర్లకు అప్పగించాలని సూచించింది. ఈ కుంభకోణానికి సంబంధించిన కేసులో మాజీ విద్యాశాఖ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత పార్థా ఛటర్జీ ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అయితే కోల్‌కత్తా హైకోర్టు తీసుకున్న తాజా నిర్ణయం.. మమతా ప్రభుత్వానికి పెద్ద దెబ్బ అనే అభిప్రాయం అయితే రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అయితే ఈ మొత్తం ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర భర్తీ పక్రియ మళ్లీ తాజాగా నిర్వహించాలని సూచించింది. ఇక ఈ పక్రియ అంతా పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ జరగాలని ఆ ఆదేశాల్లో ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక 2016లో ఎయిడ్ స్కూళ్లలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతరుల భర్తీకి రాష్ట ప్రభుత్వం స్టేట్ లెవెల్ సెలక్షన్ టెస్ట్ నిర్వహించింది. మొత్తం 24,640 ఉపాధ్యాయల పోస్టులకు ఈ పరీక్ష నిర్వహించారు. దీంతో దాదాపు 23 లక్షల మంది ఈ పరీక్షకు హాజరయ్యారు.

## ఛత్తీస్‌గడ్ ఎన్కౌంటర్.. ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయిన టాప్ మావోయిస్టులు..




వరుస ఎన్కౌంటర్లు, అరెస్టులతో డీలాపడిన.. మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ తగిలింది. విశాఖ రేంజ్ డీఐజీ ఎదుట ఆరుగురు మావోయిస్టులు లొంగిపోయారు. అది కూడా కీలక చత్తీస్‌గఢ్ క్యాడర్‌కు చెందిన మావోయిస్టులు. లొంగిపోయిన వారిలో ఓ డిసిఎం, ముగ్గురు ఏసిఎంలు, మరో ఇద్దరు పార్టీ మెంబర్లున్నారు. లొంగిపోయిన వారంతా సౌత్ బస్తర్ డివిజన్, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చెందినవారు. ఏపీ ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లో మావోయిస్టు పార్టీ కార్యకలాపాల్లో వీరంతా కీలకంగా వ్యవహరించినవారే కావడం విశేషం.. లొంగిపోయిన వారిలో డివిజనల్ కమిటీ మెంబర్ కుహరం మిథిలేస్ అలియాస్ రాజు, ఏసీఎంలు బరసే మాస, వెట్టి బీమా, వంజం రామే అలియాస్ కమల, పార్టీ మెంబర్లు మడకం సుక్కి, దూడి సోనీ ఉన్నారు. డివిజనల్ కమిటీ మెంబర్ కుహరం మిథిలేస్ అలియాస్ రాజు.. కిష్టారం ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. అతని తలపై ఐదు లక్షల రివార్డు ఉంది. గత 18 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మిథిలేస్.. ఏపీ, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దుల్లో నాలుగు ఎదురుకాల్పుల్లో పాల్గొన్నాడు. 14 మంది జవాన్లను హతమార్చిన కీలకమైన బుర్కా పాల్ ఘటనతో సహా.. మూడు హత్యలతో పాటు 30 కి పైగా ఘటనల్లో పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. ఇక ఏరియా కమిటీ సభ్యుడు బరిసే మాసపై నాలుగు లక్షల రివార్డు ఉంది. ఏపీ, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల రాష్ట్రాల సరిహద్దుల్లో మూడు ఎదుర్కొల్పులు రెండు పోలీసు బలగాలపై దాడులు సహా మూడు హత్యలు.. 20 కి పైగా ఘటనల్లో పాల్గొన్నాడు. మరో ఏరియా కమిటీ మెంబర్ భీమా పై నాలుగు లక్షల రివార్డు ఉంది. ఏపీ, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల బోర్డర్ లో నాలుగు ఎదురుకాల్పులతో పాటు రెండు పోలీస్ బాలగాలపై దాడుల సహా 25 కు పైగా ఘటనల్లో పాల్గొన్నాడు. ఏసీఎం వంజం రామే అలియాస్ కమలపై నాలుగు లక్షల రివార్డు ఉంది. ఈమె జనాతన సర్కార్ కమిటీలో పనిచేస్తూ మావోయిస్టు పార్టీ రిక్రూట్మెంట్ లో కీలక పాత్ర పోషించింది. ఇక పార్టీ మెంబర్ మడకం సుక్కి తలపై లక్ష రివార్డు ఉంది.. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దుల్లో పదికిపైగా ఘటనలో పాల్గొంది. దూడి సోనీ.. మావోయిస్టు పార్టీ రిక్రూట్మెంట్లో ప్రధాన పాత్ర పోషించిందని పోలీసులు తెలిపారు. దళంపై విరక్తితో పాటు.. ఆకర్షితులై ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టులు లొంగిపోయారని అంటున్నారు డిఐజి విశాల్ గున్ని.. ఛత్తీస్‌గఢ్ లో ఎన్కౌంటర్ తో పాటు ఆ ప్రాంత కేడర్ కు చెందిన ఆరుగురు మావోయిస్టుల లొంగుబాటుతో మావోయిస్టు పార్టీ బలహీన పడుతుందని అన్నారు. భద్రతా బలగాలు పోలీసుల వ్యూహాత్మక విధానాలు సత్ఫలితాలను ఇస్తు న్నాయని.. వాటిని ఇంటర్ స్టేట్ కోఆర్డినేషన్ తో మరింత విస్తృతం చేస్తామన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 23-04-2024

## హంగ్ వస్తే... జమిలి లెక్కేంటీ

ఎప్పటి నుంచో వినిపిస్తున్నట్లుగానే మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ జమిలి ఎన్నికలకు జైకొట్టింది. ఈ కమిటీ తను నివేదించిన నివేదికలో పలు అంశాలకు సిఫార్సు చేసింది. హంగ్ వచ్చినా, అవిశ్వాస తీర్మానం వంటి పరిస్థితులు నెలకొన్నా,మళ్ళీ ఎన్నికలు నిర్వహించి కొత్త సభను ఏర్పాటుచేయాలని సూచించింది. ఎల్లవేళలా,అధికారంలో ఉండే పార్టీలకు సంపూర్ణమైన మెజారిటీ ఉండకపోవచ్చు.సంకీర్ణంగా ప్రభుత్వాలు నడిపే క్రమంలో, విభేదాల వల్ల ప్రభుత్వం పడిపోయినప్పుడు,ఎన్నికలు మళ్ళీ నిర్వహించాల్సి వస్తుంది. ఇటువంటి సందర్భాల్లో ఏమి చేయాలి? అనే సందేహాలు ఉన్నాయి. ఇలా జమిలి ఎన్నికల అంశంలో అనేక అనుకూల, ప్రతికూల అంశాలు,సందేహాలు, అనుమానాలు ఉన్నాయి. వీటన్నింటిపై దేశ వ్యాప్తంగా సమగ్రమైన చర్చ జరగాలి. ప్రజామోదాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలి.చర్చలో అన్ని పార్టీలు పాల్గొనాలి.మంచిచెడు, లాభనష్టాలు బేరీజువేసుకోవాలి. "కేవలం ఇది చర్చించే విషయం కాదని,భారత్ కు ఎంతో అవసరం", అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేకమార్లు ఉద్ఘాటించారు. పార్టీల రాజకీయ స్వార్థాలు ఎట్లా ఉన్నా,దేశ ప్రజల మంచికి,దేశ ప్రగతికి పట్టంకట్టే విధానాలను స్వాగతించవచ్చు.ఒకప్పుటి ఏకకాల ఎన్నికలను పునరుద్ధరించాలన్నది ప్రధాన సిఫార్సు.దేశానికి స్వాతంత్ర్య లభించిన తొలిరోజుల్లో ఈ వ్యవస్థ ఉండేది. ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంతో పాటు దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేయడానికి జమిలి ఎన్నికలు ఉపయోగపడతాయని బిజెపి ప్రభుత్వం చెబుతున్న మరోమాట. అసెంబ్లీ,లోక్ సభ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం తొలిదశ కాగా,ఈ ఎన్నికలు జరిగిన 100రోజుల లోపే మున్సిపాలిటీలు, పంచాయతీలకు కూడా ఎన్నికలు నిర్వహించడం రెండో దశలో జరగాల్సిన కార్యాచరణగా ఉండాలని ఈ కమిటీ బలంగా చెబుతోంది. కాకపోతే,దీనికోసం ఆర్టికల్ 325ను సవరించాలి. ఈ సవరణకు రాష్ట్రాల సహకారం అవసరం. రేపటి ఎన్నికల ఫలితాల తర్వాత కానీ,ఆ యా పార్టీల బలాబలాలు తెలియరావు. సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసే దిశగా కమిటీ పనిచేయడం కూడా ప్రారంభించింది. ప్రజల నుంచి సూచనలు, సలహాలను ఆహ్వానించింది. స్పందన కూడా విశేషంగా వచ్చింది. వేలాదిగా ఈ -మెయిల్స్ వచ్చాయి. కేంద్రం మొన్నామధ్యనే 6 జాతీయ పార్టీలు, 33 ప్రాంతీయ పార్టీల నుంచి అభిప్రాయాలు కోరింది. ఇప్పటివరకూ 35 పార్టీల నుంచి అభిప్రాయాలు సేకరించినట్లు తెలుస్తోంది.జమిలి ఎన్నికలకు సంబంధించి న్యాయ కమిషన్ నుంచి కూడా సలహాలు తీసుకుంది. మరి కొన్ని నెలల వ్యవధిలోనే సాధారణ ఎన్నికలు జరగాల్సిన నేపథ్యంలో,ప్రతిపక్ష పార్టీల వ్యాఖ్యల వేడి పెరుగుతోంది.అనేకసార్లు లోక్ సభ రద్దయిందని, భవిష్యత్తులో కూడా అటువంటి పరిస్థితులు తలెత్తుతాయనే భయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఓటర్ల ఎన్నికల విశ్వాసాన్ని ఉల్లంఘించడం న్యాయమా? అని ఆమె ప్రశ్నిస్తున్నారు.తృణమూల్ పాటు మిగిలిన ప్రతిపక్ష పార్టీలకు అనేక భయాలు ఉన్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌కు ఎన్నో అనుమానాలు ఉన్నాయి.'జమిలి' అంటే రాష్ట్రాలపై దాడి చేయడమేనని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శనా బాణాలు సంధిస్తునే వున్నారు.ఈ ఎన్నికల వల్ల సామాన్యులకు ఒరిగేదేంటని కేజ్రీవాల్ ప్రశ్నిస్తున్నారు. 2029 నుంచి లోక్ సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేలా లా కమిషన్ ఓ ఫార్ములా రూపొందిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. లా కమిషన్ ఇంకా తుది నివేదికను తయారుచేయాల్సివుంది. పంచాయతీల నుంచి పార్లమెంట్ దాకా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలన్నది బిజెపి ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ముఖ్యంగా,దీనివల్ల డబ్బు ఆదా అవుతుందని,ఆ ధనాన్ని అభివృద్ధి పనుల కోసం కేటాయించవచ్చని మోదీ సర్కార్ వాదిస్తోంది.ఈ చర్చ ఈనాటిది కాదు.2019లో రెండవసారి అధికారంలోకి వచ్చిన వెనువెంటనే అన్ని పార్టీలను ఆహ్వానించి దీనిపై చర్చ కూడా జరిపారు.అప్పట్లో దేశ వ్యాప్తంగా మొత్తం నలభై రాజకీయ పార్టీలను ఈ సమాలోచనకు ఆహ్వానించారు. 21పార్టీలు మాత్రమే హాజరయ్యాయి.తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రాంతీయ పార్టీలు అప్పట్లో జమిలి ఎన్నికలకు జై కొట్టాయి. వచ్చిన మిగిలిన పార్టీలు విభిన్న స్వరాలను వినిపించాయి. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగానే ఉంది. లోక్ సభకు,శాసనసభలకు సమాంతరంగా ఏకకాలంలో జరపడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి, ప్రధానంగా ఖర్చు కలిసివస్తుందన్నది వాస్తవమే. వివిధ ఎన్నికల కోడ్ పేరుతో జరగాల్సిన కార్యక్రమాలు జరగకుండా పనులు ఆగిపోవడం, సమయం వృధా అవ్వడం మొదలైన వాటికి అడ్డుగోడ పడుతుంది.తద్వారా పనిరోజులు పెరుగుతాయి.ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. కనీసం రెండు,మూడు రాష్ట్రాలలో ఎన్నికలు తప్పనిసరిగా వస్తుంటాయి.ఈ నేపథ్యంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోడానికి వెనుకాడే పరిస్థితి వస్తుంది.అదే ఉంటే,కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి మరింతగా పరిపాలనపై దృష్టి సారించే వెసులుబాటు ఉంటుంది. ఐదేళ్లకొకసారి అన్ని వ్యవస్థలకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల రాజకీయ సుస్థిరత నెలకొనే అవకాశం ఉంది.బిజెపి ప్రతిపాదిస్తున్న జమిలి ఎన్నికలపై కొందరు అనేక అనుమానాలు, సందేహాలు,అభ్యంతరాలు వ్యక్తం చేశారు.ఈ ప్రతిపాదన వల్ల ఎటుచూసినా,కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికే ఎక్కువ మేలుజరుగుతుందనీ,అందుకే, దీనిపై బలంగా ప్రచారం చేస్తోందనే భావంలో ప్రతిపక్షాలు ఉన్నాయి.కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సహజంగా ఆధిక్యత వస్తుందనీ,దాని వల్ల ప్రాంతీయ పార్టీలకు నష్టం జరుగుతుందనే భయంలో కొన్ని ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి.దీని వల్ల వారు అనుసరించే విధానాల వల్ల దేశ సమగ్రతకు జమిలి ఎన్నికల

## అట్టహాసంగా భూమా అఖిలప్రియ నామినేషన్





ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 22 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ భారీ జనసందోహం మధ్య అట్టహాసంగా సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా ఆళ్లగడ్డ లోనీ తమ నివాసం నుంచి పాత బస్టాండ్ మీదుగా పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, బారి జన సందోహం తో ర్యాలీ గా వచ్చారు. అనంతరం భూమా అఖిలప్రియ మీడియాతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో నాకోసం ఎన్నో కేసులు వేయించుకొని జైలుకు వెళ్లిన భూమా కార్యకర్తలకు, ఆళ్లగడ్డ ప్రజలకు నేను రుణపడి ఉంటాను అన్నారు. మా తల్లిదండ్రులను కోల్పోయిన తర్వాత మా జీవితం మొత్తం ఆళ్లగడ్డ ప్రజల కోసం అంకితం చేసామనీ అన్నారు. ఎన్నికలలో గెలుపొందిన తర్వాత నేను ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలు నెరవేర్చిన తరువాతనే మళ్లీ ఎన్నికలలో పాల్గొంటాననీ అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు కార్యకర్తలందరూ రిలాక్స్ అవ్వండి మీ ఆశీర్వాదాలతో నేను ముందుండి పనులు చేయిస్తూ నడిపిస్తానన్నారు. తల్లిదండ్రులు మరణించి పది సంవత్సరాలైనా తల్లిదండ్రులు లేని లోటు మా కుటుంబానికి లేకుండా మమ్మల్ని చూసుకున్నది ఈ ఆళ్లగడ్డ ప్రజలేనని అన్నారు. గతం లో మేము అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్కరిపై కేసులు పెట్టలేదనీ, కానీ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలపైన అక్రమ కేసులు పెట్టి చాలా ఇబ్బందులకు గురి చేశారు అన్నారు. ఈ విషయాన్ని వైసిపి నాయకులు కూడా ఒకసారి ఆలోచన చేయాలన్నారు. ఓటు నాకు మాత్రమే వెయ్యండి అని నేను చెప్పట్లేదు నాకు ఓటు వేస్తే నేను ఏం చేస్తాను నా ఆలోచన విధానాలతో ఆళ్లగడ్డ అన్నివిదాల అభివృద్ధి చేసి చూపిస్తామని మాత్రమే మీకు చెప్తున్నాననీ ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్, కేంద్ర కాటన్ బోర్డ్ మాజీ డైరెక్టర్ సి పీ శ్రీనివాస రెడ్డి, టిడిపి, నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేయకపోతే రాజీనామా చేస్తావా..? రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాల్



సంగారెడ్డి : పంద్రాగస్టు లోపు రూ. 39 వేల కోట్ల రుణమాఫీ చేయకపోతే రాజీనావమా చేస్తావా..? అని సీఎం రేవంత్ రెడ్డికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో మాజీ మంత్రి హరీష్ రావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.ఇంకా రైతుబంధు ఇవ్వనే ఇవ్వలేదు.. కానీ ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేస్తా అంటున్నాడని రేవంత్‌పై హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మీరిచ్చిన గ్యారెంటీలే మీకు భస్మాసురహస్తం అవుతాయి. సీఎం రేవంత్ రెడ్డి నన్ను ఎందుకు ఓడించాలో చెప్పాలి అన్నారు. మిమ్మల్ని ఓడించడానికి 100 కారణాలు ఉన్నాయి. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి బోనస్, ఆసరా పెన్షన్ పెంపు, మహిళలకు రూ. 2500 సహాయం, కళ్యాణాలక్ష్మి కింద తులం బంగారం, నిరుద్యోగ భృతిపై మాట తప్పినందుకు కాంగ్రెస్‌ను ఓడించాలని హరీశ్‌రావు సూచించారు.రేవంత్ రెడ్డి అంటే మాటల కోతలు.. కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలు అని హరీశ్‌రావు విమర్శించారు. నాలుగున్నర నెలల్లోనే ఏదేదో చేసినట్టు ఓటేయకపోతే పథకాలు బంద్ అవుతాయని రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ఆత్మహత్యలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అంటే కరువు, కరెంట్ కోతలు, మంచినీళ్ల కష్టాలు, అవినీతి. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా దక్కలేదు.. మీ పాలన వద్దని ప్రజలు అనుకుంటున్నారు. మీ పార్టీ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు, హనుమంతరావులే మా సీఎం కలవట్లేదు అని అంటున్నారు. మెడలో పేగులేసుకుంటా, మానవ బాంబునై పేలుతా, డ్రాయర్ ఊడగొడుతా అని సీఎం పదవికి అర్థం లేకుండా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## వికారాబాద్ జిల్లాలో ఆర్టీసీ డ్రైవర్ ను కొట్టిన ప్రయాణికుడు

వికారాబాద్: ఆర్టీసీ డిపోలో బస్సులు నిలిచిపోయయి. డ్రైవర్ పై ప్రయాణికుడు దాడికి దిగినందుకు గాను నిరసనగా డ్రైవర్లు బస్సులు నిలిపివేశారు. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ డిపోలో బస్సు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న రాములు అనే వ్యక్తిపై నవాజ్ అనే ప్రయాణికుడు దాడి చేశాడు.బస్సు అలస్యంగా వచ్చిందని నవాజ్ డ్రైవర్, కండక్టర్ ను ప్రశ్నించగా.. భోజనం చేస్తున్నాం.. ఐదు నిమిషాల్లో బయలు దేరుతామని డ్రైవర్, కండక్టర్ చెప్పారు.ఈ క్రమంలోనే ఆగ్రహం తెచ్చుకున్న నవాజ్ డ్రైవర్ రాములు పైకి దాడికి దిగాడు. ఘటనపై తోటి వారు కలగజేసుకుని సర్దిచెప్పారు. ఆర్టీసీ అధికారులు ఘటనపై వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు నవాజ్ పై చర్యలు తీసుకోవాలని బస్సులు నిలిపి ఆందోళనకు దిగారు డ్రైవర్లు . పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాం కేసు నమోదయ్యిందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.



## అమెరికాలో తీవ్ర విషాదం

హైదరాబాద్, ఏప్రిల్ 22అమెరికాలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి చెందడం తీవ్ర విషాదం నింపింది. కరీంనగర్ (, జనగామ జిల్లాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు అక్కడి పోలీసులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ స్వాతి, డాక్టర్ నవీన్ దంపతుల కుమారుడు నివేశ్ (20), జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ మండలంలోని శివునిపల్లికి చెందిన స్వర్ణకారుడు పార్శి కమల్ కుమార్, పద్మ దంపతుల పెద్ద కుమారుడు గౌతమ్ కుమార్ (19) అమెరికాలోని అరిజోనా స్టేట్ విశ్వ విద్యాలయంలో బీటెక్ రెండో ఏడాది చదువుతున్నారు. శనివారం రాత్రి వీరు తమ స్నేహితులతో కలిసి వర్శిటీ నుంచి కారులో ఇంటికి వస్తుండగా.. వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ గుర్తు తెలియని వాహనం వీరి వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదం వెనుక సీట్లో కూర్చున్న నివేశ్, గౌతమ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడి పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నం మృతుల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. మృతదేహాలను స్వగ్రామాలకు తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గౌతమ్ కుమార్ మృతదేహం స్వగ్రామం చేరుకోవడానికి రెండు, మూడు రోజుల సమయం పడుతుందని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. నివేశ్ మృతదేహాన్ని హుజూరాబాద్ తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.ఉన్నత చదువుల కోసం స్కాట్లాండ్ వెళ్లిన ఇద్దరు తెలుగు విద్యార్థులు సైతం ఇటీవలే ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలుగు రాష్ట్రాలకు చెందిన జితేంద్రనాథ్ కరుటూరి (26), చాణక్య బొలిశెట్టి (22) స్కాట్లాండ్ లోని డూండీ యూనివర్శిటీలో మాస్టర్స్ చదువుతున్నారు. ఈ నెల 17న బుధవారం సాయంత్రం ఇద్దరు స్నేహితులతో కలిసి పెర్త్ షైర్ లోని 'లిన్ ఆఫ్ తమ్మెల్'కు వెళ్లారు.

## నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలిరండి అభిమానులకు కార్యకర్తలకు గంగుల పిలుపు




మీడియాతో మాట్లాడుతున్న గంగుల ప్రభాకర్ రెడ్డి

ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 22 విభారె న్యూస్ :-ఆళ్లగడ్డ నియోజకవర్గం వైకాపా అభ్యర్థిగా నా కుమారుడు, గంగుల బ్రిజేంద్ర రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి భారీగా అభిమానులు కార్యకర్తలు తరలిరావాలని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగంగులబ్రిజేంద్రరెడ్డినామినేషన్‌బుధవారం జరుగుతుందని నియోజకవర్గం లోని వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీఎత్తునతరలివచ్చి నామినేషన్ సందర్భంగా ర్యాలీలో పాల్గొని డిజైన్ గారికిమద్దతుఇవ్వడంతోపాటుఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

## నేడు నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలి రండి కార్యకర్తలకు పిలుపు



మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ భాష

ఫోటో రైట్ అప్ :- ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 22 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హుస్సేన్ భాష మంగళ వారం నామినేషన్ వేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన సోమ వారం మీడియాతో మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల కాంగ్రెస్ పార్లమెంటు ఇంచార్జ్ బిసి లక్ష్మీ నరసింహ యాదవ్, మాజీ పిసిసి అధ్యక్షులు తులసి రెడ్డి రాను న్నారని కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మతం ఆధారంగా ఏ నాగరిక దేశం పౌరసత్వాన్ని ఇవ్వదు: సీఎం విజయన్



కన్నూరు: ఏ నాగరిక దేశమైనా మతం ఆధారంగా పౌరసత్వాన్ని ఇవ్వదని కేరళ సీఎం విజయన్‌అన్నారు. దేశంలోని సెక్యులర్ భావాలకు పౌరసత్వ సవరణ బిల్లు వ్యతిరేకమని ఆయన తెలిపారు. సెక్యులరిజం రక్షణ కోరుతూ సీఏఏకు వ్యతిరేకంగా తాము పోరాడుతుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం బీజేపీకి వ్యతిరేకంగా ఎటువంటి నిరసన తెలుపులేదన్నారు. రాష్ట్రంలో లోకసభ ఎన్నికల ప్రచార నిమిత్తం ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. మట్టన్నూరులో ఆయన ప్రసంగిస్తూ.. ఏ నాగరితక దేశమైన మతం ఆధారంగా పౌరసత్వాన్ని ఇవ్వలేదన్నారు. మతాన్ని ఆధారం చేసుకుని కాందిశీకలను విడదీయదన్నారు. పౌరసత్వాన్ని ఇచ్చి దాని ఆధారంగా మతాన్ని క్రియేట్‌చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో ఆర్ఎస్ఎస్ ఎజెం



# రాయలసీమపై కాంగ్రెస్ దృష్టి

తిరుపతి, ఏప్రిల్ 22 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీని షర్మిల వ్యూహాత్మకంగా ఎన్నికల పోరాటంలో బరిలో నిలుపుతున్నట్లుగా కనిపిస్తోంది. ఏపీ కాంగ్రెస్ వ్యవహారాలపై తెర వెనుక కొంత మంది సీనియర్లు పని చేస్తున్నారు. కేవీపీ రామచంద్రరావు, రఘువీరారెడ్డి లాంటి వాళ్లు బయట పెద్దగా కనిపించడం లేదు. కానీ తెర వెనుక మాత్రం చురుగ్గా వ్యవహరిస్తున్నారు. వైసీపీలో అసంతృప్తికి గురైన నేతల్ని తీసుకుని పోటీకి ఒప్పిస్తున్నారు. రాయలసీమతో పాటు కోస్తాలో బలమైన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రచారం చేస్తున్నారు. అయితే వీరి వ్యూహాలన్నీ గెలవడానికి కాదు.. ఓడించగలిగే శక్తి ఉందని నిరూపించడానికి అన్నట్లుగా రాజకీయం నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ బలాన్ని రాయలసీమలో బలంగా చూపించేలా షర్మిల ప్రయత్నం చేస్తున్నారు. విస్తృత పర్యటనలు చేస్తున్నారు. కడప పార్లమెంట్ నియోజకవర్గం మొత్తం ఓ సారి సంచలనం రేపారు. కొంగు చాపి న్యాయం చేయాలని ప్రజల్ని కోరారు. ఆమె ప్రకటనతో ఒక్క సారిగా వైసీపీలో ప్రకంపనలు వచ్చాయి. అలాగే వైఎస్ వివేకా హత్య కేసును చర్చనీయాంశం చేశారు. అయితే కోర్టుకెళ్లి ఎవరూ మాట్లాడకుండా ఆర్డర్స్ తెచ్చుకున్నారు వైసీపీ నేతలు. కానీ ప్రజల్లో చర్చ మాత్రం ఆగే అవకాశం కనిపించడం లేదు. కడప నుంచి ప్రారంభించి షర్మిల కర్నూలులోనూ ప్రచారం చేశారు. షర్మిల సభలకు జనం ఉరకలెత్తకపోయినా కాంగ్రెస్ పార్టీకి కూడా ఆదరణ ఉంది అనిపించేలా వస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి కనీసం సభలు పెట్టేంత వెసులుబాటు ఉండేది కాదు. కానీ ఇప్పుడు షర్మిలసభ అంటే.. జన సమీకరణ చూపించగలుగుతున్నారు. కడప, కర్నూలు జిల్లాల్లో షర్మిల చేసిన ప్రచారానికి పెద్ద ఎత్తున స్పందన వచ్చిందని కాంగ్రెస్ వర్గాలు సంతృప్తిగా ఉన్నాయి. సునీత కూడా షర్మిలతో ప్రచారం చేస్తున్నారు. నామినేషన్ల దాఖలు తర్వాత కూడా రాయలసీమలోనే షర్మిల ఎక్కువగా ప్రచారం చేసే అవకాశం ఉంది. కొన్ని కీలక నియోజకవర్గాలపై గురి పెట్టి.. ప్రచారం చేయనున్నారు. కాంగ్రెస్ కు వచ్చే ప్రతి ఓటు వైసీపీదేనన్న అభిప్రాయం ఉంది. ముస్లిం, దళిత ఓటర్లు ఈ సారి కాంగ్రెస్ వైపు మొగ్గే అవకాశాలు ఉన్నాయి. వైఎస్ వివేకా హత్య కేసు వ్యవహారంతో మహిళా ఓటర్లు వైసీపీకి దూరమవుతారని.. తమకు దగ్గరవుతారని కాంగ్రెస్ అనుకుంటోంది. షర్మిల రాయలసీమలో సీట్లు గెలవలేకపోవచ్చు కానీ.. వైసీపీ ఓటమిని శాసిస్తే మాత్రం.. తర్వాత ఆమెదే రాజకీయ భవిష్యత్ అయ్యే అవకాశం ఉంది. షర్మిలనే ప్రజలు వారసురాలిగా గుర్తిస్తున్నరన్న అభిప్రాయం పెరుగుతుంది. వైసీపీ ఉనికి ప్రమాదంలో పడుతుంది.. మళ్లీ కాంగ్రెస్సే ముందుకు వస్తుంది. ఈ వ్యూహంతోనే షర్మిల అడుగులు వేస్తున్నట్లుగా చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఓ ప్రత్యేక వ్యూహంతోనే రాజకీయం చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. షర్మిల ప్రత్యేకంగా ఓ బ్యాకప్ టీమును ఏర్పాటు చేసుకుని కీలకమైన నియోజకవర్గాల్లో అవకాశం ఉన్న చోట ప్రభావం చూపే నాయకుల్ని ఆకర్షించి మరీ టిక్కెట్లు ఇచ్చేందుకు వెనుకాడటం లేదు. ఇప్పటికి నలుగురు ఎమ్మెల్యేలు, ఓ కేంద్ర మాజీ మంత్రి వైసీపీలో చేరి అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. ఎమ్మెల్యేలంతా దళితులే. అంతే కాదు నియోజకవర్గాల్లో అభ్యర్థులుగా ఖరారు చేసిన వారిలో చాలా మంది తమ తమ సామాజికవర్గాల్లో అంతో ఇంతో పట్టున్నవారే. పైగా ఆర్థికంగానూ బలంగా ఉండే వారిని ఎంపిక చేసుకున్నారు. నందికొట్కూరు నుంచి ఆర్థర్, చింతలపూడి నుంచి ఎలీజా, పూతలపట్టు నుంచి ఎంఎస్ బాబు, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు కాంగ్రెస్ లో చేరారు. వీరంతా వైసీపీకి వీర విధేయులు. టిక్కెట్ ఇవ్వకపోయినా చాలా రోజులు పార్టీని వీడలేదు. అయినా ఆ పార్టీని వదిలేసి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. టిక్కెట్ ఇవ్వకపోయినా చాలా రోజులుగా సైలెంట్ గా ఉన్న తర్వాత షర్మిల టీం చర్చలు జరిపి వీరిని పోటీకి అంగీకరింప చేసింది. ఇక కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి .. జగన్ పై తీవ్ర ఆరోపణలు చేసి కాంగ్రెస్ లో చేరి.. టెక్కలి నుంచి పోటీ చేయడానికి సిద్ధమయ్యారు.ఇలా కనీసం 30 నుంచి 40 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ బలమైన అభ్యర్థుల్ని నిలబెడుతోంది. అయితే వీరి బలం గెలవడానికి సరిపోదు. కానీ ఓడించడానికి ఉపయోగపడుతుంది. కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికల్లో ఏ స్థానంలోనూ నోటాను మించి ఓట్లు రాలేదు. కానీ ఈ సారి షర్మిల ప్రభావం గట్టిగా కనిపించనుంది. కీలకమైన స్థానాల్లో పది నుంచి పదిహేను వేల ఓట్లు చీలిస్తే పోటీలో ఉన్న కొంత మంది అభ్యర్థుల జాతకాలు తారుమారు అవుతాయి. అంత బలం చూపించేవారినే అభ్యర్థులుగా ఖరారు చేశారు. కర్ణాటక,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి. అక్కడ్నుంచి ఏపీ కాంగ్రెస్ పార్టీకి సాయం అందుతోంది. రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్నారు. విశాఖ బహిరంగసభలోనూ ప్రసంగించారు. . కాంగ్రెస్ పార్టీ చీల్చే ప్రతి ఓటు వైసీపీకి లాసే. పీసీసీ చీఫ్ గా షర్మిల బాధ్యతుల తీసుకుంటే తాను పూర్తి స్థాయిలో సహకరిస్తానని గతంలో రేవంత్ ప్రకటించారు. ఆ ప్రకారం ఆపరేషన్ నిర్వహిస్తున్నారని అంటున్నారు. కాంగ్రెస్ కు పని చేస్తే.. టీడీపీకి ఎలా మేలు చేసినట్లన్న డౌట్ రావొచ్చు. అదే రాజకీయం. కాంగ్రెస్ ఎన్ని ఓట్లు చీలిస్తే.. వైసీపీకి అంత డ్యామేజ్. కర్ణాటక నుంచి కూడా సహకారం అందుతోందని చెబుతున్నారు. అన్నీ కలసి వస్తే షర్మిల కాంగ్రెస్ పార్టీ ఉనికిని ఏపీలో బలంగా చాటే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజల సానుభూతి లభించి.. కడపలో సంచలనం సృష్టిస్తే.. ఇక తిరుగు ఉండదని అనుకోవచ్చు.


# గుంతకల్లు లో వ్యూహాలు, ప్రతి వ్యూహాలు

అనంతపురం, ఏప్రిల్ 22 ఆ నియోజకవర్గంలో ఆ నేతకు టికెట్ ఇస్తే సహకరించే పరిస్థితి లేదన్నారు. పక్క జిల్లా నుంచి వచ్చి పార్టీలో చేరితే టికెట్ ఎలా ఇస్తారు అంటూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పైనే ప్రత్యక్షంగా విమర్శలు కూడా గుప్పించారు. అవన్నీ లెక్కచేయని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆ నేత పార్టీలోకి చేరగాని గుంతకల్లు అసెంబ్లీ టికెట్లు కేటాయించారు. ఇంతకు ఆ నేత ఎవరు ఆ నేతపైన చంద్రబాబు నాయుడుకి అంత నమ్మకం ఏంటి ఈ స్టోరీలో తెలుసుకుందాం. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలు పార్టీలో చాలామందికి మింగుడు పడటం లేదు. పార్టీ నేతలు సీనియర్లు ఎంత చెప్పినా వినకుండా గెలుపే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆ పార్టీ నేతలు చెవులు కొరుకుంటున్నారు. అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం అసెంబ్లీపై చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టిని సారించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆలూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన గుమ్మనూరు జయరాం.. ముఖ్యమంత్రి జగన్ క్యాబినెట్లో కార్మిక శాఖ మంత్రిగా కొనసాగుతున్న సమయంలోనే వైసీపీ పార్టీలో ఇమడలేక కొన్ని అనివార్య కారణాలతో ఆ పార్టీని విడాల్సి వచ్చింది. దీంతో గుమ్మనూరు జయరాం ఏ పార్టీలోకి వెళ్తారు అని పెద్ద చర్చని కొనసాగింది. అనుకోకుండా గుమ్మనూరు జయరాం టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. పార్టీలోకి అధినేత చంద్రబాబు నాయుడు మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం కు ఏకంగా గుంతకల్లు అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించారు. వాల్మీకి (బీసీ) సామాజిక వర్గంలో అనతి కాలంలోనే గుర్తింపు తెచ్చుకున్న నేతగా గుమ్మనూరు జయరాంకు పేరుంది. ఆలూరు నియోజకవర్గం నుంచి 2009 ఎన్నికల్లో పిఆర్పి తరఫున పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున 2014, 2019 ఎన్నికల్లో విజయం సాధించారు. జగన్ క్యాబినెట్లో మంత్రిగా కూడా పనిచేశారు. రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి సామాజిక వర్గంలో గుర్తింపు తెచ్చుకున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు గుంతకల్లు నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో గుంతకల్లు నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీలో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. అవేమీ లెక్క చేయని గుమ్మనూరు జయరాం ఎన్నికలు నాటికి అందర్నీ ఏకతాటిపై తెచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. దీంతో నియోజకవర్గంలోని వ్యతిరేకులను,అసంతృప్తులను ఏకం చేసేందుకు జయరాం సోదరుడు నారాయణస్వామి, కుమారుడు ఈశ్వర్ రంగంలోకి దిగారు. మండలాల వారీగా నాయకులతో కలుస్తూ వ్యతిరేకులను అసంతృప్తులను కలిసి పార్టీకి పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో తెలియజేస్తూ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ క్యాడర్ ను ఏకతాటిపైకి తెచ్చి గుంతకల్లు నియోజకవర్గంలో గెలుపు దిశగా అడుగులు వేస్తున్నారు. ఎన్నికల్లో టికెట్ రాకపోవడంతో మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ తీవ్ర అసంతృప్తితో ఉండడంతో గుంతకల్లు నియోజకవర్గంలోని అసంతృప్తులను ఏకం చేసేందుకు అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి రంగంలోకి దింపి జితేంద్ర గౌడ్ ను పార్టీ కోసం పనిచేయాలని ఆదేశించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అధినేత చంద్రబాబు నాయుడు జితేంద్ర గౌడ్ కి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానంటూ హామీ ఇచ్చారు. స్వయంగా అధినేత హామీ ఇవ్వడంతో శాంతిచ్చిన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ గుమ్మనూరు జయరాంకు సహకరించలని నియోజకవర్గ తెలుగుదేశం క్యాడర్ కు పిలుపునిచ్చారు. పార్టీలో ఎన్ని సమస్యలు ఉన్నా కూడా మన అధినేత చంద్రబాబునాయుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచే విధంగా పలు సందర్భాల్లో మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ప్రసంగించారు. గుంతకల్లు నియోజకవర్గం వ్యాప్తంగా వాల్మీకి (బీసీ) ఓటర్లు అధికంగా ఉండడంతో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన గుమ్మనూరు జయరాంకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు టికెట్ ఇచ్చినట్లు జోరుగా చర్చ సాగుతుంది. మరోవైపు జిల్లా వ్యాప్తంగా గుంతకల్లు,రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గం లో కూడా బీసీ ఓటర్లు అధికంగా ఉండడంతో ఆ సామాజిక వర్గానికి అధినేత చంద్రబాబు నాయుడు ప్రాధాన్యత ఇచ్చినట్లు కూడా తెలుస్తోంది. మరోవైపు వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి వైసీపీ తరఫున బరిలో నిలుస్తున్నారు.

# మర్రిచెట్టు తొర్రలో 66 లక్షలు

ఒంగోలు, ఏప్రిల్ 22 మర్రిచెట్టు తొర్రలో రూ.66 లక్షల నగదును చూసిన పోలీసులు అవాక్కయ్యారు. ఓ ఏటీఎం వ్యానులో నగదు చోరీ చేసిన దొంగలు ఎక్కడ దాచాలో తెలియక చెట్టు తొర్రలో సొమ్ము దాచారు. నిందితులను గుర్తించిన పోలీసులు నగదు రికవరీ చేశారు. ఈ ఘటన ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 18న ఒంగోలులోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఏటీఎం దగ్గర చోరీ జరిగింది. ఒంగోలు – కర్నూల్ రోడ్డులోని ఓ పెట్రోల్ బంకు ఆవరణలో ఏటీఎంల్లో నగదు నింపే సీఎంఎస్ ఏజెన్సీకి చెందిన వ్యాన్ వచ్చి ఆగింది. ఈ వాహనంలో రూ.68 లక్షల నగదు ఉండగా.. సిబ్బంది మధ్యాహ్నం సమయం కావడంతో భోజనం చేసేందుకు వెళ్లారు. వారు తిరిగి వచ్చి చూసే సరికి వ్యానులో నగదు మాయమైంది. సినీ ఫక్కీలో జరిగిన ఈ ఘటనపై సీఎంఎస్ ఏజెన్సీ పోలీసులకు సమాచారం ఇచ్చింది. వాహనం నుంచి సుమారు రూ.66 లక్షల నగదు దోపిడీకి గురైనట్లు సంస్థ లోకల్ మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వ్యాన్ డోర్ మధ్యలో ఉన్న హోల్ లో నుంచి చెయ్యి పెట్టి లాక్ ఓపెన్ చేసిన దుండగులు.. అక్కడే బ్యాగులో ఉన్న రూ.66 లక్షలు దోచుకుని వెళ్లారు. ఈ నెల 18న ఒంగోలు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఏటీఎం దగ్గర చోరీ జరిగింది. ఒంగోలు–కర్నూలు రోడ్డులోని ఓ పెట్రోల్ బంకు ఆవరణలో ఏటీఎంలలో నగదు నింపే సీఎంఎస్ ఏజెన్సీకి చెందిన వ్యాను వచ్చింది. ఈ వ్యానులో రూ.68 లక్షల నగదు ఉంది. మధ్యాహ్నం సమయం కావడంతో నగదు ఉన్న వ్యాను పెట్రోల్ బంక్ ఆవరణలో నిలిపి ఏటియం సెంటర్ వెనుక వైపు భోజనం చేసేందుకు వెళ్లారు. సిబ్బంది తిరిగి వచ్చే సరికే వ్యానులో నగదు మాయం అయింది. సినీ ఫక్కీ జరిగిన ఈ చోరీ ఘటనపై సీఎంఎస్ ఏజెన్సీ పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఈ వాహనం నుంచి సుమారు రూ. 66 లక్షల నగదు ఎత్తుకెళ్లినట్టు సీఎంఎస్ సంస్థ లోకల్ మేనేజర్ కొండారెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వ్యాన్ డోర్ మధ్యలో ఉన్న హోల్‌లో నుంచి చెయ్యి పెట్టి లాక్ ఓపెన్ చేసి లోపలికి వెళ్లిన దుండగులు... అక్కడే ఉన్న బ్యాగులో రూ.66 లక్షలు సర్దుకుని పరారయ్యాడు. రెండు లక్షలను అక్కడే వదిలేశాడు. లంచ్ చేసి వచ్చిన సిబ్బంది వ్యాను డోర్ తీసి ఉండడంతో వెంటనే నగదు కోసం చూశారు. క్యాష్ కనిపించకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల దర్యాప్తులో సీఎంఎస్ ఉద్యోగులే నిందితులని తేలిపింది. దొంగిలించిన డబ్బు మొత్తాన్ని నిందితులు ఓ మర్రి చెట్టు తొర్రలో దాచి పెట్టడం ఇక్కడ విశేషం. ఒంగోలు సీఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ కొండారెడ్డి, సీఎంఎస్ మాజీ ఉద్యోగి మహేష్‌బాబ, రాచర్ల రాజశేఖర్ చోరీ చేసినట్లు గుర్తించారు. టెక్నికల్ ఆధారాలతో ముందు మహేష్ బాబును పట్టుకున్నామన్నారు. అతడిని విచారించగా... అసలు విషయం తెలిసిందన్నారు. చోరీ చేసిన నగదును మర్రి చెట్టు తొర్రలో దాచారని, డబ్బు రికవరీ ప్రకాశం ఎస్పీ గరుడ్ సుమిత్ అనీల్ తెలిపారు. లింగారెడ్డి కాలనీలోని సీఎంఎస్ కార్యాలయం వద్ద రాజశేఖర్, కొండారెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. పనిచేస్తున్న కంపెనీకే కన్నం వేయాలని ప్రయత్నించి నిందితులు దొరికిపోయారు.

# త్రిముఖ పోటీలో అసమ్మతి కుంపట్లు...




నెల్లూరు, ఏప్రిల్ 22 ఎన్నికల వేళ కూటమిలో అసమ్మతి కుంపట్లు కాక రేపుతూనే ఉన్నాయి. నామినేషన్ల పర్వం కొనసాగుతున్నా టిక్కెట్ల వేడి ఇంకా చల్లారడం లేదు. టిక్కెట్లు దక్కకపోవడంతో పలువురు నేతలు తాడోపేడో తేల్చుకునేందుకు రెడీ అవుతున్నారు. ప్రత్యర్థుల సంగతి ఏమోగానీ.. స్వపక్షంలోనే విపక్షం తయారు కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కూటమి అభ్యర్థులు. తాజాగా.. నెల్లూరు జిల్లా టీడీపీలో రెబల్స్ బెడద క్యాండేట్లకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఇంతకీ.. నెల్లూరు జిల్లాలో రెబల్స్ బెడద ఎవరెవర్ని వెంటాడుతోంది.? రెబల్స్‌తో కూటమి నేతలు ఎలాంటి చర్చలు చేస్తున్నారు.?ఏపీ రాజకీయాలు హాట్‌హాట్‌గా కొనసాగుతున్నాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులందరూ ఎవరికివారు జోరుగా ప్రచారం చేస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్తున్నారు. అయితే.. నామినేషన్ల గడువు ముగింపు దశకు చేరుకుంటున్నా.. కూటమిలో మాత్రం కుంపట్లు చల్లారడం లేదు. దానికి తగ్గట్లే.. నెల్లూరు జిల్లా టీడీపీలో నేతల అసమ్మతి రోజురోజుకీ ముదురుతోంది. ప్రధానంగా.. కందుకూరు నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. కందుకూరు టిక్కెట్ టీడీపీ అధిష్టానం ఇంటూరి నాగేశ్వరరావుకి ఇవ్వగా.. అవకాశం దక్కకపోవడంతో ఇంటూరి రాజేష్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కందుకూరు టిక్కెట్ దక్కలేదనే కోపంతో రెబల్‌గా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. దానిలో భాగంగా ఆత్మీయ సమావేశం నిర్వహించిన ఇంటూరి రాజేష్.. కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. అంతేకాదు.. కందుకూరులో టీడీపీని ఓడించి తీరుతానని రాజేష్ శపథం చేయడం ఆసక్తిగా మారుతోంది. టీడీపీ అధిష్టానంతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమైన కందుకూరు రెబల్ అభ్యర్థి రాజేష్‌కి స్థానికంగానూ మద్దతు పెరుగుతోంది. మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నేత దివి శివరాం రాజేష్‌కు మద్దతు ప్రకటించడం ఆసక్తిగా మారింది. టీడీపీ అధిష్టానం టిక్కెట్ ఇచ్చిన ఇంటూరు నాగేశ్వరరావుకు మద్దతు ఇవ్వబోనని తేల్చి చెప్పారు శివరాం. రాజేష్ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. తమ కుటుంబాన్ని దూషించిన నాగేశ్వర్ రావుకు ఎట్టిపరిస్థితుల్లో మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు దివి శివరాం.మరోవైపు.. నెల్లూరు జిల్లా కావలిలోనూ రెబల్ రచ్చ ముదురుతోంది. కావలి టీడీపీ అభ్యర్థిగా కావ్య క్రిష్ణారెడ్డి బరిలో దిగుతుండగా.. బీజేపీ నేత పసుపులేటి సుధాకర్ రెబల్‌గా పోటీకి సిద్ధమయ్యారు. బీజేపీని వీడి టీడీపీ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించిన ఆయన.. చంద్రబాబు మోసం చేశారంటూ మండిపడ్డారు. ఈ క్రమంలోనే.. ఇండిపెండెంట్‌గా బరిలో దిగేందుకు నిర్ణయం తీసుకున్నారు పసుపులేటి సుధాకర్. రేపు నామినేషన్ వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అటు.. జోరుగా ప్రచారం చేస్తున్న పసుపులేటి సుధాకర్‌ని టీడీపీ నేతలు బుజ్జగించినా ఫలితం దక్కలేదు. ఇదిచాలదన్నట్లు.. ఎన్నికల్లో పోటీ చేసి సత్తా ఏంటో చూపిస్తానన్నారు పసుపులేటి సుధాకర్. దాంతో.. కావలి టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా.. నెల్లూరు జిల్లా కందుకూరు, కావలి నియోజకవర్గాల్లో రెబల్స్ బెడదతో కూటమి క్యాండేట్లు తలలు పట్టుకుంటున్నారు. అయితే.. కూటమి అగ్రనేతలు రంగంలోకి దిగి రెబల్స్‌ను బుజ్జగిస్తున్న నేపథ్యంలో.. నామినేషన్ల పర్వం ముగిసేనాటికి విత్‌డ్రా చేసుకుంటారా?లేదా అన్నది చూడాలి.

# ఏజెన్సీలో గర్భిణీల కష్టాలు

కాకినాడ, ఏప్రిల్ 22 ఏజెన్సీలో గర్భిణీల కష్టాలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ఆస్పత్రికి వెళ్లేందుకు కనీస సదుపాయాలు లేక, డోలీలనే నమ్ముకోవాల్సి వస్తుంది. తాజాగా అల్లూరి జిల్లాలో మరో ఘటన వెలుగులోకి వచ్చింది.అల్లూరి జిల్లా డుంబ్రిగూడ మండలం బొడ్లమామిడిలో నిండు గర్భిణీకి డోలి కష్టాలు ఎదురయ్యాయి. రోడ్డు సదుపాయం సరిగా లేక అంబులెన్స్ రాలేక సన్యాసమ్మ అనే గర్భిణీ నరకయాతన అనుభవించింది. దాదాపు రెండు కిలోమీటర్లు డోలి మోత మోయాల్సి వచ్చింది. పక్కా రోడ్డు నిర్మించాలని విన్నవిస్తున్నారు స్థానిక గిరిజనులు.డుంబ్రిగుడ మండలం కొల్లాపూట్ పంచాయతీకి చెందిన బొడ్ల మామిడి గ్రామస్తురాలు సన్యాసమ్మకు డెలివరీ సమయం కావడంతో పురిటి నొప్పులు మొదలయ్యాయి.

# తాడిపత్రిలో తొడగొట్టేది ఎవరు..

అనంతపురం, ఏప్రిల్ 22 (న్యూస్ పల్స్)గత ఎన్నికల్లో తాడిపత్రి నియోజకవర్గంలో సంచలనం నమోదయింది. దశాబ్దాలుగా ఏలిన జేసీ కుటుంబానికి కంచుకోటను కేతిరెడ్డి పెద్దారెడ్డి బద్దలు కొట్టగలిగారు. అప్పట్లో జగన్ వేవ్ తో అందరూ ఓటమిపాలయినట్లుగానే తాము ఓడిపోయామని జేసీ బ్రదర్స్ సర్ది చెప్పుకున్నారు. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికల్లో జేసీ ప్రభాకర్ రెడ్డి గెలిచి ఇక్కడ పట్టు తమకు సడలలేదని నిరూపించారు. అందుకే ఈసారి తాడిపత్రి నియోజకవర్గంలో ఎన్నిక మాత్రం మామూలుగా లేదు. మొన్నటి వరకూ పెద్దారెడ్డి అసలు సరిపోడని భావించిన ప్రజలు గెలిపించారు. రెండోసారి ఆయనకు ఛాన్స్ ఇస్తారా? లేక జేసీ అస్మిత్ రెడ్డిని ఆశీర్వదిస్తారా? అన్నది మాత్రం పెద్ద ప్రశ్నగానే ఉందిఎమ్మిగనూరు ఏమవుతుందో? పెద్దారెడ్డి నమ్మకం... రాయలసీమలో వైసీపీ బలంగా ఉంది. అందులో ఏమాత్రం సందేహం లేదు. అదే సమయంలో జేసీ కుటుంబానికి కూడా పట్టున్న తాడిపత్రిలో మాత్రం గెలుపోటములను అంచనా వేయలేని పరిస్థితి. 2019 ఎన్నికలకు ముందు వరకూ అది జేసీ బ్రదర్స్ అడ్డా. కానీ ఆ పేరును పెద్దారెడ్డి చెరిపేశారు. జేసీ సోదరులకు ఇక్కడ ఏమీ లేదని నిరూపించారు. ఐదేళ్లలో తనను తాను నాయకుడిగా నిరూపించుకునే ప్రయత్నం చేశాడు పెద్దారెడ్డి. నియోజకవర్గాన్ని వదలకుండా.. అక్కడే అంటిపెట్టుకుని ఉన్న పెద్దారెడ్డి తనను మరొకసారి ఆశీర్వదించాలని కోరుతున్నారు. సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే తనను గెలిపించాలని ఆయన ఇంటింటికీ తిరుగుతున్నారు మరోవైపు గత ఎన్నికల్లో ఓటమి బాధతో కసితో ఉన్న జేసీ ఫ్యామిలీ ఈసారి కూడా జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడైన అస్మిత్ రెడ్డిని బరిలోకి దించింది. గత ఎన్నికల్లో ఓటమి పాలయిన సానుభూతితో పాటు జేసీ బ్రదర్స్ కుటుంబానికి ఉన్న పట్టు కూడా తన గెలుపునకు ఉపయోగపడుతుందని అస్మిత్ రెడ్డి భావిస్తున్నారు. పెద్దారెడ్డితో పోలిస్తే తాను యువకుడిని కావడంతో తాను గెలిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పుకుంటూ ఇల్లిల్లూ తిరుగుతున్నారు. జేసీ కుటుంబానికి ఈ ఎన్నికల్లో ఒకే సీటు రావడం... అదీ తాడిపత్రి కావడంతో అందరూ తాడిపత్రిపైనే ఫోకస్ పెట్టారు. తలా ఒక దిక్కుకు వెళ్లి ప్రచారాన్ని చేస్తున్నారుఇక ఆర్థికంగా కూడా ఇటు వైసీపీ, అటు టీడీపీ నేతలు బలమైన వారు కావడంతో డబ్బులు తాడిపత్రి నియోజ కవర్గంలో బాగానే ఖర్చవుతున్నాయంటున్నారు. జేసీకుటుంబం ఈసారి అస్మిత్ రెడ్డి గెలుపును ప్రెస్టీజియస్ గా తీసుకోగా, పెద్దారెడ్డి తనను ఖచ్చితంగా ప్రజలు దగ్గరకు తీసుకుంటారన్న గట్టి నమ్మకంతో ఉన్నారు. ఇద్దరూ ఆర్థికంగా, సామాజికంగా బలమైన వారే. బలం, బలగం కూడా ఇద్దరికీ సమానంగానే ఉంది. కానీ ప్రజల నాడి మాత్రం ఎవరికీ అర్థం కావడం లేదు. జేసీ కుటుంబం ఈసారి గెలిచి కోల్పోయిన ప్రతిష్టను తిరిగి నిలబెట్టుకోవాలని చూస్తుండగా, కేతిరెడ్డి పెద్దారెడ్డి సయితం గెలిచి తొడకొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. మరి జనం ఎవరికి జేజేలు కొడతారన్నది చూడాల్సి ఉంది.

# సంచలనంగా మారిన వీడియో

విజయవాడ, ఏప్రిల్ 22 ఏపీలో రాజకీయాల్లో ఓ వీడియో సంచలనంగా మారింది. రాజకీయాల్లో ఒక్కసారిగా హీట్ పెంచింది. టీడీపీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీడియోను వైసీపీ రిలీజ్ చేసింది. వైసీపీ 147 స్థానాల్లో ముందంజలో ఉన్నట్లు అధికార పార్టీ రిలీజ్ చేసిన టీడీపీ వీడియోలో ఉంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. టీడీపీ అంతర్గత సమావేశానికి సంబంధించిన వీడియోను వైసీపీ విడుదల చేసింది. అందులో వైసీపీ గెలుపు అంచనాలపై డిస్కషన్ జరిగినట్లుగా ఉంది. టీడీపీ స్టేట్ ఎలక్షన్ సెల్ కోఆర్డినేటర్ గా ఉన్న కోనేరు సురేశ్ టీడీపీ నేతలకు చెబుతున్న వివరాలు ఆ వీడియోలో ఉన్నాయి. వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజం టేషన్ ఇచ్చారుఇందులో భాగంగానే 147 స్థానాల్లో వైఎస్ఆర్ సీపీ ముందుంది

## నాలుగో రోజు 25 మంది అభ్యర్థుల నామినేషన్లు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22–నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాలుగో రోజైన సోమవారం నాడు పార్లమెంట్ నియోజకవర్గానికి 6 మంది అభ్యర్థులు, అసెంబ్లీ నియోజకవర్గాలకు 19 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సంబంధిత పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు సమర్పించారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీ చేసిన అభ్యర్థుల వివరాలు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈ క్రింద విధంగా ఉన్నాయి. "నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం" 1) బైరెడ్డి శబరి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి2) జి. వెంకటరమణ, స్వతంత్ర అభ్యర్థి 3)మల్లేశ్వరుడు, స్వతంత్ర అభ్యర్థి4) జి.రామ పుష్పావతి, స్వతంత్ర అభ్యర్థి 5)సింధు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి6)శివకుమార్, స్వతంత్ర అభ్యర్థి–. "ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గంలో " 1) భూమా అఖిలప్రియ, టిడిపి2) చుందూరు వెంకటరమణ, నీతి నిజాయితీ పార్టీ3) ముక్కమల్ల కృష్ణారెడ్డి, ప్రజా ఏక్తా పార్టీ"135 – శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గంలో" 1) పల్లె చంద్రశేఖర్, బహుజన సమాజ్ పార్టీ2) బుడ్డా రాజశేఖర్ రెడ్డి టిడిపి (2 సెట్లు)3) మహమ్మద్ యూనిష్, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా4) చింత నాగేశ్వరరావు, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ (2 సెట్లు)" నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గంలో" 1) జి జయసూర్య టిడిపి 2) బండి జయరాజు, టిడిపి3) ధారా సుధీర్, వైఎస్ఆర్సిపి4) ఎం.బాలరాజు, స్వతంత్ర అభ్యర్థి. " నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో" 1) యాపరాల్ల లక్ష్మీనరసమ్మ, టిడిపి తరపున2)ఎన్ఎండి ఫరూక్, టిడిపి– "బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలో" 1)కునుదుల వెంకటరెడ్డి, స్వతంత్ర అభ్యర్థి2) ఎర్రగుడి మధు కృష్ణ, స్వతంత్ర అభ్యర్థి3) గోగుల సుగుణమ్మ, స్వతంత్ర అభ్యర్థి. 'డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో" 1) బుగ్గనరాజేంద్రనాథ్, వైఎస్ఆర్సిపి పార్టీ( 2 సెట్లు)2) ఆవుల మహేష్, స్వతంత్ర అభ్యర్థి3) కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ

## అట్టహాసంగా నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి నామినేషన్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22– సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు వద్ద నంద్యాల తెలుగుదేశం పార్టీ లోక్ సభ అభ్యర్థిగా డాక్టర్ . బైరెడ్డి శబరి నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు వేలాదిగా తరలివచ్చి కలెక్టరేట్ కు చేరుకున్నారు . ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అభ్యర్థితో పాటు మరో నాలుగురికి లోపలికి అవకాశం కల్పించడంతో శబరి తండ్రి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చిన్నాన బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఎన్ ఎమ్ డి ఖుద్దుస్, లాయర్ మనోహర్ రెడ్డిలు వెళ్లి నామినేషన్ పత్రాలు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులుకు అందజేశారు. అనంతరం జరిగిన ప్రచార సభలో ఆతీ. బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల ఓఖ గా నన్ను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శబరి భర్త శివ చరణ్ రెడ్డి, కుటుంబ సభ్యులు, అభిమానులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

### అభిరుచి మధు బిజెపి నంద్యాల పార్లమెంట్ కోఆర్డినేటర్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22–ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటామని నంద్యాల పార్లమెంటు బిజెపి కోఆర్డినేటర్ అభిరుచి మధు స్పష్టం చేశారు. వికసిత్ ఆంధ్ర వికసిత్ భారత్ ఇది మోదీ గ్యారంటీ ప్రియతమా ప్రధాని నరేంద్ర మోడీ గారి అభివృద్ధి సంకల్పం కరపత్రాన్ని సోమవారం నంద్యాల పార్లమెంట్ కార్యాలయంలో బిజెపి పార్లమెంట్ కోఆర్డినేటర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు . గడపగడపకు బిజెపి కార్యక్రమంలో ఈ కరపత్రాన్ని ప్రజలందరికీ చేర్చాలని నిర్ణయించారు . అదేవిధంగా బిజెపి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ నంద్యాల జిల్లాలో ఎన్డీఏ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు .



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ కాంగ్రెస్ అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి





అనంతపురం ప్రతినిధి విభారే న్యూస్ ఏప్రిల్2 కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందని ఉరవకొండ నియోజకవర్గం అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో ఉరవకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ఐదు మండలాల్లో ప్రతి గ్రామంలోనూ వై మధుసూదన్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు అందులో భాగంగానే హావలిగి గ్రామం లో సోమవారం స్థానిక కాంగ్రెస్ మరియు సిపిఎం నాయకులతో కలిసి మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం విలేఖర్లతో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని, అంతేకాకుండా ప్రత్యేక హోదా సాధించాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసునామీలో జగన్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం


విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22–రాష్ట్రంలో ప్రకృతి వనరులు దోపిడీకి గురౌతున్నాయని, దొంగల ముఠాకు లీడర్ వై ఎస్ జగన్ అని, రైతులకు నాసిరకం విత్తనాలు అంటగట్టి నట్టేట ముంచిన నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డికి మళ్ళీ ఎంపీ అభ్యర్థిగా టిక్కెట్ ఇచ్చావా జగన్ అంటూ, నంద్యాల లోక్ సభ అభ్యర్థి డాక్టరు . బైరెడ్డి శబరితో పాటు ఏడు అసెంబ్లీ స్థానాలను టీడీపీ గెలువబోతోందని, జన సునామీలో జగన్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని, చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకొని రాష్ట్ర ప్రజల కష్టాలు తొలగించుకుందామని, జగన్ ప్రభుత్వంలో రాష్ట్రం ఆగమాగమైందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం నంద్యాల

**ఎంపీ గా డాక్టర్. బైరెడ్డి శబరిని భారీ మెజారిటీతో గెలిపించండి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి**



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నంద్యాల టీడీపీ లోక్ సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ . బైరెడ్డి శబరి వేలాది టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో తరలివచ్చి నామినేషన్ దాఖాలు చేశారు.కాటసాని, శిల్పా కుటుంబాలతో పాటు గంగుల, బుగ్గనలు కూడా ఓడిపోతున్నారని,ఎన్ ఎమ్ డి ఫరూక్, భూమా అఖిలప్రియ, కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి, జయసూర్య, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరు చరిత, బి సి జనార్ధన్ రెడ్డిలు ఎమ్మెల్యే లుగా, ఎంపీ గా డాక్టర్ . బైరెడ్డి శబరి లు భారీ మెజారిటీతో గెలువబోతున్నారని బైరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ . బైరెడ్డి శబరి, అసెంబ్లీ అభ్యర్థి ఎన్ ఎమ్ డి ఫరూక్ లతో పాటు టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## ట్యాంకర్ల తో నీటి సరఫరా





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22–: పట్టణంలో పలు కాలనీల్లో ప్రజలకు ట్యాంక ర్లతో తాగునీటి సరఫరా చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం లో కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి నివారణకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పైప్ లైన్ సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్న పలు కాలనీల్లో ఐదు ట్యాంకర్లతో రోజుకు 35 టిప్పులు పలు కాలనీలకు సరఫరా చేస్తున్నామని ఆయన అన్నారు. క్రాంతి నగర్ లో ఆర్ టీసీ కాలనీలో. ఎస్పీవైరెడ్డి మోడల్ కాలనీ. ఆటోనగర్ లో రాజీవ్ గృహ కల్పన లో. పీవీ నగర్. బొమ్మల సత్రంలో ఉన్న అనాధాశ్రమం. బొగ్గు లైన్లలో పలు చోట్ల , నీటి సమస్య ఉండడంతో ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడకుం డా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటునామని చెప్పారు. నంద్యాల పట్టణ ప్రజలకు అమృత హస్తం పథకం కింద తొందరలో వెలుగోడు నుంచి ఒక మోటర్ ద్వారా నీటిని విడుదల చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని కమిషనర్ నిరంజన్ రెడ్డి తెలిపారు, ఈ సమావేశంలో ఎమ్ ఈఈ రమణ మూర్తి. డీఈ శ్రీనివాసులు రెడ్డి. ఉన్నారు

## పదవ తరగతి ఫలితాల్లో భాష్యం స్కూల్ ప్రభంజనం..

ఎమ్మిగనూరు ఏప్రిల్ 22 విభారె న్యూస్..100% ఉత్తీర్ణతఎమ్మిగనూరు భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు సోమవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు . భాష్యం స్కూల్లోమొత్తం 51 మంది విద్యార్థులకు గాను.550 పైచిలుకులు సాధించిన విద్యార్థులు 16 మంది. మరియు 500పై చిలుకు సాధించిన విద్యార్థులు .. 30 మంది విద్యార్థులు స్కూల్ టాపర్ 600 మార్కులకు గాను బి. లతిక (588/600,) యం . ఆయేషా (579/600,) ఎస్. సుజాధ్ హుసేన్(577/600 ) మార్కులు సాధించారు. ఫలితాల్లో విజయఢంగా మోగించిన విద్యార్థులను భాష్యం చైర్మన్ రామకృష్ణ సార్ డైరెక్టర్హ నుమంతరావు సార్, సీఈఓ అనిల్ కుమార్ సార్, ప్రిన్సిపాల్ మాచాని కవితలు అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాచాని కవిత మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు మంచి మార్కులతో జయకేతనం ఎగరవేయడంతోపాటు 100% ఉత్తీర్ణత సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు.అనంతరం విద్యార్థులతో కేక్ కట్ చేయించి వారికి తినిపించారు స్కూల్ ఆవరణలో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ వేడుకల్లో అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి అభ్యర్థి ఎన్ఎండిఫరూక్ ముఖ్యనచరలు వైసీపీ లో చేరిక...



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22–నంద్యాల టిడిపి అభ్యర్థి ఫరూక్ ముఖ్య అనుచరులైన షోహెల్ రానా, మహబూబ్ బాషాలతో సహా 300 మంది టిడిపి కార్యకర్తలు వైఎస్ఆర్సిపి నాయకుడు గన్నికరీం ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ అకుంఠిత దీక్షతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## టెన్త్ ఫలితాలలో భాష్యం విజయకేతనం




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22––టెన్త్ ఫలితాల్లో నంద్యాల పట్టణంలోని ఎస్బిఐ కాలని భాష్యం పాఠశాల నందు సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు కైవసం చేసుకొని సత్తా చాటిన భాష్యం పాఠశాల. 100 శాతం ఉత్తీర్ణత నిలిచిన ఏకైక పాఠశాల. ఈ పరీక్షకు 23 మంది విద్యార్థులు హాజరు కాగా, పాఠశాలలో అత్యధికంగా 581 మార్కులతో మొదటి స్థానం సాధించాడు. ఇందులో 550 పైగా 9 మంది విద్యార్థులు 500 లకు పైగా 3, మరియు 400 లకు పైగా 8 మంది విద్యార్థులు ఉన్నారు.భాష్యం విద్యా సంస్థల అధినేత రామకృష్ణ , డైరెక్టర్ హనుమంతరావు రాయలసీమ జేఈఓ. అనిల్ కుమార్ విద్యార్థులకు మంచి ఫలితాలు సాధించాలని ప్రణాళికలను ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇస్తూ మంచి ఉత్తీర్ణత సాధించడానికి ఎంత గానో తోడ్పాటును అందించారు. ప్రిన్సిపల్ హాలీమ , విద్యార్థిని, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపిన స్వీట్స్ అందజేసి వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో బాన సంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

## గడపగడపకు సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే సతీమణి నాగిని రవిసింగారెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22–నంద్యాల పట్టణంలోని 9వ వార్డులో కౌన్సిలర్ దండె నాగమ్మ, ఇంచార్జి దండె సుధాకర్ అలాగే 28వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీమని నాగిని రవిసింగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రజలు అందిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## సునయన ఆడిటోరియంలో మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, ఏప్రిల్, 22 : కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను త్వరితగతిన చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సౌండ్ సిస్టమ్ ను పరిశీలిస్తూ వేదిక మీద ఉండి మాట్లాడితే క్రింద ఉన్న వారికి ఎటువంటి రీసౌండ్ లేకుండా స్పష్టంగా వినిపిస్తుందా లేదా అని సౌండ్ సిస్టమ్ ను పరిశీలించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190